
బాన్సువాడ లో న్యాయమూర్తి టీఎస్పీ భార్గవి..


బాన్సువాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పోచారం


బాన్సువాడలో పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు షేక్ జుబేర్


జిల్లా కోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి వరప్రసాద్


కామారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి


కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ ఇందుప్రియ


పెద్ద కొడప్గల్లో..


రామారెడ్డి పోలీస్స్టేషన్లో..


మాచారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో


మహ్మద్నగర్లో..

# వాడవాడలా గణతంత్ర వేడుకలు

**వాడవాడలా** గనతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా అదనపు కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి డాక్టర్ సీహెచ్.వీ.ఆర్ఆర్ వరప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో సింధూశర్మ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇందూప్రియ జెండాను ఆవిష్కరించారు. బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి,

*- నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 26*


ఎస్పీ కార్యాలయంలో సింధూశర్మ


రాజంపేటలో..


బిచ్కుందలో..


పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..


లింగంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న నాయకులు


ఎల్లారెడ్డిలోని డీఎస్పీ కార్యాలయంలో..


ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో


పెద్దమల్లారెడ్డిలో ..


నస్రుల్లాబాద్లో..


మద్నూర్లో..


కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి హారిక


ఎల్లారెడ్డి బీఆర్ఎస్ కార్యాలయంలో..


సోమేశ్వర్ గ్రామంలో..


బీబీపేట్లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ..


గాంధారిలో..


నాగిరెడ్డిపేటలో..

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు


ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 26: ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ను మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లారెడ్డి పట్టణంలోని ఫాంహౌస్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 26తో మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తుండడంతో వారు తమ నాయకుణ్ణి కలిసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డు కౌన్సిలర్లు భూంగారి రాము, ఎరుకల సాయిలు, నాయకులు శ్రావణ్కుమార్, ఇమ్రాన్ ఉన్నారు.

## బోరు డ్రిల్లింగ్ పనుల ప్రారంభం

లింగంపేట, జనవరి 26: మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో బోరు డ్రిల్లింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. తాగునీటి సమస్య నెలకొన్నదని తండావాసులు ఎమ్మెల్యే మదన్మోహన్రావు దృష్టికి తీసుకెళ్లగా బోరు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, నాయకులు నగేశ్, రాజు, రాజేశ్వర్గౌడ్, పూల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.


బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

# నంబర్ ప్లేట్లు లేని ద్విచక్రవాహనాలు సీజ్

గాంధారి, జనవరి 26: నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరుగుతున్న 30 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీంట్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 30 ద్విచక్రవాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్రవాహనాలు చోరీలకు గురవుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు నంబర్ ప్లేట్లు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై అరుణ్ కుమార్, కానిస్టేబుళ్లు , హోంగార్డులు పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. సీజ్ చేసిన వాహనాలను సరైన ధ్రువపత్రాలను చూపించి తమ వాహనాలను తీసుకెళ్లాలని తెలిపారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలకు జరిమానా విధించడంతో పాటు, పోలీసుల సమక్షంలో వాహనాలకు నంబర్లు వేయిస్తామని తెలిపారు.


గాంధారి పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన ద్విచక్రవాహనాలను పరిశీలిస్తున్న ఎస్సై ఆంజనేయులు

## బహుజనుల ప్రత్యక్ష దైవం అంబేద్కర్

■ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డిరూరల్, జనవరి 26: ఒక్క కులానికి చెందిన వాడుగా కాకుండా భారతదేశ ప్రజలందరికీ, బహుజనులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రత్యక్షదైవమని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని సాతెల్లి గ్రామంలో ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించినట్లు భ్రమపడతారని, బ్రాహ్మణులు, వైశ్యులు, రెడ్లు, మిగతా కులాల వారు ఆయన పొందుపర్చిన ఆర్టికల్ ప్రకారం 12శాతం రిజర్వేషన్ పొందుతున్నారన్నారు. అంబేద్కర్ అంటే దళితవాడల్లోనే పెట్టుకునే విగ్రహం కాదని, ప్రపంచంలో అత్యధిక ప్రజాదరణ పొందుతూ, అత్యధిక విగ్రహాలు కలిగిన మహానాయకుడు అని పేర్కొన్నారు. ఆయన విగ్రహాలు ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయన్నారు. చదువుతోనే బ్రతుకులు మారుతాయని ప్రజలకు తెలిపిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలను వాడలు, గ్రామాల్లో నెలకొల్పడమే కాకుండా ఆయన చేసిన పనులనుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సాతెల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

## విద్యార్థులకు బహుమతుల అందజేత


విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న సాయాగౌడ్

నాగిరెడ్డిపేట, జనవరి 26: మండల కేంద్రం నాగిరెడ్డిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాయంపల్లి సాయాగౌడ్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాయాగౌడ్ తండ్రి లింగాగౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు క్రీడలు ఏర్పాటు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు రూ.3వేల విలువైన బహుమతులను అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికసాయం


గాంధారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు డబ్బులు అంజేస్తున్న మాజీ ఎంపీటీసీ తూర్పురాజు

గాంధారి, జనవరి 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు ఆదివారం పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్గౌడ్కు పది వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రాత్రి పూట గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగుతూ, సీసాలను పగులగొడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు తమ దృష్టికి తేవడంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేశ్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ కామెల్లి బాలరాజు, నాయకులు గడ శంకర్, సంగని బాలయ్య, సంగని బాబా, హైమద్, కమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల అందజేత

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 26: గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆదివారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు స్కూల్ బ్యాగులను అందజేశారు. పాఠశాలలోని 45 మంది విద్యార్థులకు సభ్యులు శ్యామ్, భావన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను వార్డు కౌన్సిలర్ భూంగారి రాము సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దాసీరాం, ఉపాధ్యాయుడు రామకృష్ణ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


లింగారెడ్డిపేట్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేసిన సభ్యులు

## మున్నూరుకాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

లింగంపేట, జనవరి 26: లింగంపేట గ్రామ మున్నూరుకాపు సంఘ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బర్ల చందు, ఉపాధ్యక్షుడిగా కడారి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బాజ కిషన్, సలహాదారులుగా పోశెట్టి, సంగయ్య, ఉదయ్కుమార్, పోకల సాయిలు, ఆవుల సాయిలు, ఆవుల మనోహర్ను ఎన్నుకున్నారు.

### ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం..


ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సన్మానం చేసిన సంఘ సభ్యులు

లింగంపేట, జనవరి 26: లింగంపేట గ్రామ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా చింతల రాజు, ఉపాధ్యక్షుడిగా కౌడ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కోత సంతోష్కుమార్, కోశాధికారిగా జక్సాని పవన్, గౌరవ అధ్యక్షుడిగా చింతల వేణును ఎన్నుకున్నారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ఆర్యవైశ్య సంఘ సభ్యులు కొత్త లక్ష్మీరాయణ, కౌడ నారాయణ, కౌడ శ్రీనివాస్, శ్రీహరి, జక్సాని రవి తదితరులు పాల్గొన్నారు.

### జుక్కల్ ముదిరాజ్ సంఘం..


పెద్దకొడప్గల్లో నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘ కార్యవర్గ సభ్యులు

పెద్దకొడప్గల్, జనవరి 26 : జుక్కల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో అధ్యక్షుడు గొర్రె రాములు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.